నిరూపిస్తే రాజీనామా

మొదటిపేజీ తరువాయి...

పరీక్ష పెట్టారో చెప్పాలని డిమాండ్ చే శారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎమ్మె ల్యే మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, గాదరి కిశోర్, మాజీ ఎ మ్మె ల్సీలు కర్నె ప్రభాకర్, ఎం శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లా డారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విద్యార్థు లకు ఉద్యోగాల్లో జరిగిన అన్యాయం పై కేసీ ఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేశారని గుర్తుచే శారు. ప్రధాని వద్ద ఒత్తిడి తెచ్చి తెలంగాణలో స్థానికులకు 95 శాతం రిజర్వేషన్లు తెచ్చిన ఘనత కేసీఆర్‌దేనని కొనియాడారు. కేసీఆర్ తొలి ముఖ్యమంత్రి కావటం వల్లే సాధ్యమైం దని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభు త్వం 24,086 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచే స్తే, తెలంగాణకు వచ్చింది 10 వేలు మాత్రమేనని తెలిపారు. కేసీఆర్ హయాంలో 2,32,308 ఉద్యోగాలకు పాలనాపరమైన అనుమతులు ఇచ్చినట్టు వివరించారు.

ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాలు

టీఎస్‌ఐపాస్ ద్వారా తాము 24 వేల పరి శ్రమలకు అనుమతులు ఇచ్చామని, 4 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని, పరిశ్ర మలు రావడం ద్వారా ప్రైవేట్ రంగంలో 24 లక్షల ఉద్యోగాలు యువతకు వచ్చాయని కేటీ ఆర్ తెలిపారు. ప్రభుత్వ రంగంలో 2.36 లక్షల ఉద్యోగాలతో కలిపి పదేండ్లలో 26.3 లక్షలకుపైగా ఉద్యోగాలు ఇచ్చినట్టు వివరిం చారు. మరే రాష్ట్రమైనా ఇంతకుమించి ఉద్యో గాలను భర్తీ చేసినట్టు నిరూపిస్తే తెల్లారే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాలు విసిరారు. రేవంత్‌రెడ్డి వచ్చాక ఐదు నెలల్లో ఒక్క నోటిఫికేషన్ అయినా వచ్చిందా? అని ప్రశ్నించారు. తామిచ్చిన గ్రూప్-1 నోటిఫికేషన్ రద్దు చేసి దానికి 60 పోస్టులు కలిపి నోటిఫికేషన్ ఇచ్చాడని గుర్తుచే శారు. డీఎస్సీ ద్వారా తాము 28 వేల ఉద్యో గాలు వేస్తే రేవంత్ అప్పుడు లొల్లి పెట్టిండని, తాము డీఎస్సీ ద్వారా 5 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే దానిని రద్దుచేసి మరో 5 వేల ఉద్యోగాలు కలిపి కొత్త నోటిఫికేషన్ ఇచ్చాడని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతిపై డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క నిండు అసెంబ్లీలో మాట మార్చారని విమర్శించారు. గతంలో టెట్ ఫీజు రూ. 400 ఉంటే గొడవ చేశారని, ఇప్పుడు దానిని రూ. 2 వేలు చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫార్మాసిటీ ద్వారా 5 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనుకుంటే దానిని రద్దు చేశారని మండిపడ్డారు.

బ్రూ ట్యాక్స్

భట్టి ట్యాక్స్, రేవంత్ ట్యాక్స్, ఉత్తమ్ ట్యాక్స్ ఇలా రాష్ట్రంలో బ్రూ ట్యాక్స్ మొదలైం దని, ఎవరి దుకాణం వాళ్లదేనని కేటీఆర్ విమ ర్శించారు. బిల్డర్ల మీద కూడా ట్యాక్స్ వేస్తూ దోచుకుంటున్నారని ఆరోపించారు. పదేండ్లు అధికారానికి దూరమైన వీరు ఇప్పుడు అంది నకాడికి దోచుకుంటున్నారని పేర్కొనారు. జూపల్లి కృష్ణారావు కూడా కొత్త దుకాణం స్టార్ట్ చేయబోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో రూ. 3 వేల కోట్లకుపైగా పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైన కేన్స్ సైన్స్ టెక్నాలజీస్, వెయ్యికోట్ల పెట్టుబడులు పెట్టే కార్నింగ్ సంస్థలు వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ నుంచి టెక్ మహీంద్రా కూడా వెళ్లి పోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తంచేశారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఇన్సూరెన్స్ మంజూరు పత్రాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రి పొన్నాల, బీఆర్ఎస్ నేతలు

100 కుటుంబాలకు 2 లక్షల ఇన్సూరెన్స్ పత్రాలు

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు, వారి కుటుంబాలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. ప్రమాదవశాత్తూ మరణించిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడానికి ఇన్సూరెన్స్ మంజూరు పత్రాలను శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారిని తీసుకురాలేకపోయినా, వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కార్యకర్తల కోసం బీఆర్ఎస్ రూ.2 లక్షల ఇన్సూరెన్స్‌ను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే శనివారం దాదాపు 100 మంది కుటుంబాలకు ఇన్సూరెన్స్ పత్రాలను కేటీఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, మెతుకు ఆనంద్, బీఆర్ఎస్ లీగల్ సెల్ నాయకుడు భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలో ఉద్యోగాల భర్తీ వివరాలు

సంస్థ	అనుమతి ఇచ్చినవి	నోటిఫికేషన్ జారీ చేసినవి	భర్తీ చేసినవి	భర్తీ దశలో ఉన్నవి
టీఎస్‌పీఎస్సీ	60,918	54,015	35,250	18,765
పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు	50,425	48,247	47,068	1,179
గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు	17,631	12,904	3,694	9,210
మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు	14,283	9,684	2,047	7,637
డీఎస్సీ	34,100	28,534	22,892	5,642
యూనివర్సిటీ కామన్ బోర్డు	105	00	00	00
ఇతర సంస్థలు	54,846	49,351	49,132	219
మొత్తం	2,32,308	2,02,735	1,60,083	42,652

రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే ప్రశ్నిస్తాడు

బీర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపిస్తే అన్ని హామీలు అమలు చేసేలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడని, కాబట్టి ఆయనను గెలిపించాలని వరంగల్, ఖమ్మం, నల్లగొండ గ్రాడ్యుయేట్లకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రాకేశ్‌రెడ్డి గోల్డ్ మెడలిస్ట్ అని, క్లీన్ ఇమేజ్ ఉన్న వ్యక్తి అని ప్రశంసించారు. ఆయనపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, ఎవరినీ బ్లాక్‌మెయిల్ చేయలేదని తెలిపారు.

కోమటిరెడ్డి జోకర్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జోకర్‌గా మారిపోయారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కరెంటు పోతే జనరేటర్ ఉండదా? అని ప్రశ్నించే వీళ్లు ప్రభుత్వం నడపడం చేతకాని సన్నాసులని ధ్వజమెత్తారు. సోషల్ మీడియా అబద్ధపు ప్రచారాలను యూత్ నమ్మిందని పేర్కొన్నారు. ఉస్మానియా విద్యార్థులు బీరు, బిర్యానీకి ఆశపడే అడ్డా కూలీలంటూ రేవంత్ రెడ్డి అవమానించారని కేటీఆర్ గుర్తుచేశారు.

కరెంటు ఇచ్చుడు చేతకాక సన్నాసి మాటలు

పదేండ్లు తాము నడిపిన సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నడపలేకపోతున్నదని కేటీఆర్ ప్రశ్నించారు. కరెంటు ఇచ్చుడు చేతకాక సన్నాసి మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. 20 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే యాదాద్రి పవర్ ప్లాంట్‌ను అప్పగించినా కోతలు లేకుండా నడపలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వరంగల్ ఎంజీఎం, భువనగిరి దవాఖానల్లో కరెంటు పోతే టార్చ్‌లైట్ల వెలుగులో వైద్యం చేశారని గుర్తుచేశారు. మేడిగడ్డ విషయంలోనూ కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు చేశారని విమర్శించారు. అప్పుడు తాము చెప్పినా పట్టించుకోకుండా నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ చెప్పిందని ఇప్పుడు కాఫర్ డ్యాం కడతామని చెప్తున్నారని కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

ఇది కేసీఆర్ దార్శనికతకు నిదర్శనం

యాదాద్రి పవర్‌ప్లాంట్ బాయిలర్ ప్రారంభంపై కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, మే 25(నమస్తే తెలంగాణ): నల్లగొండ జిల్లాలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్(వైటీపీఎస్) రెండు యూనిట్లకు సంబంధించిన బాయిలర్‌ను గత వారం ఇంజినీర్లు ప్రారంభించిన విషయాన్ని మీతో పంచుకోవడం సంతోషంగా ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో తెలంగాణ స్వయం సమృద్ధి సాధించేలా చేయాలన్న కేసీఆర్ దృఢ సంకల్పానికి, దార్శనికతకు ఈ ప్లాంటు నిదర్శనమని శనివారం ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ ప్లాంటు సామర్థ్యం 4,000 మెగావాట్లు అని, దేశంలోనే ఓ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే అతిపెద్ద ప్లాంటు ఇదేనని చెప్పారు. రూ.20,400 కోట్ల వ్యయంగల ఈ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతను బీఆర్ఎస్ సర్కారు ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీహెచ్ఈఎల్‌కు అప్పగించినట్టు, విద్యుత్ రంగంలో ప్రభుత్వ రంగ సంస్థకు ఇంత భారీస్థాయి ఆర్డర్ ఇవ్వడం ఇదే ప్రథమమని చెప్పారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 20,000 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యానికి పెంచిందని, దేశ చరిత్రలో అసమానమైన విజయగాథ అని వివరించారు.

బీఆర్ఎస్ నాయకుడిపై కాంగ్రెస్ దాడి

- రామాయంపేట పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ గజవాడ నాగరాజుకు తప్పిన ప్రాణాపాయం
- దాడి నుంచి బయటపడ్డ మరో నలుగురు
- మెరుగైన చికిత్స కోసం కామారెడ్డి దవాఖానకు తరలింపు
- దాడిని ఖండించిన మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు

చికిత్స పొందుతున్న కౌన్సిలర్ నాగరాజు

రామాయంపేట, మే 25 : కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితిమీరుతున్నాయి. రోజుకో చోట బీఆర్ఎస్ శ్రేణులపై దాడులకు దిగుతూ భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. శనివారం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణం బీఆర్ఎస్ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజుపై కాంగ్రెస్ నాయకుడు పోచమ్మల గణేశ్ హత్యాయత్నానికి పాల్పడడం సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళితే.. నాగరాజుకు, పోచమ్మల గణేశ్‌కు కొంతకాలంగా భూమి విషయమై గొడవలు జరుగుతున్నాయి. శనివారం పట్టణంలోని ఓ ఆలయం వద్ద పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడుతుండగా అక్కడికి 5 లీటర్ల పెట్రోల్ డబ్బాతో వచ్చిన గణేశ్ నాగరాజుపై దాడికి దిగడంతో పాటు ఒంటిపై పెట్రోల్ పోశాడు. అక్కడే ఉన్న వాళ్లు విషయం గ్రహించి వెంటనే గణేశ్‌ను పక్కకు తోసేయడంతో ప్రాణాపాయం నుంచి తప్పింది. బీఆర్ఎస్ శ్రేణులకు విషయం తెలియడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. నాగరాజును రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి ప్రథమ చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమంగా మారడంతో కామారెడ్డిలోని ఓ ప్రైవేటు దవాఖానలో చేర్పించారు. బీఆర్ఎస్ నాయకులు, పోలీస్‌స్టేషన్‌లో గణేశ్‌పై ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రశ్నించే గొంతుకను ఆపలేరు: హరీశ్

ప్రశ్నించే గొంతుకను కాంగ్రెస్ బెదిరింపులతో నిలువరించలేదని, బీఆర్ఎస్ నాయకుడు గజవాడ నాగరాజుపై కాంగ్రెస్ నాయకుడు పోచమ్మల గణేశ్ దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకుల ఆగడాలు ఇలాగే ఉంటే ప్రతిదాడులు ఉంటాయని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు కచ్చితంగా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజల సమస్యలను వెలికితీస్తారని పేర్కొన్నారు. దాడికి కారకులైన వారిని శిక్షించేలా ఎస్పీతో మాట్లాడుతానని, త్వరలోనే రామాయంపేటకు వస్తానని తెలిపారు.

రేవంత్‌ది దొంగల ముఠా

- కాంగ్రెస్ మోసాలకు ఎమ్మెల్సీ ఉపఎన్నికలో బుద్ధిచెప్పాలి
- రాకేశ్‌రెడ్డికి ఓటు వేస్తే నిరుద్యోగ యువత సమస్యలకు పరిష్కారం
- మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి దొంగల ముఠాను తయారు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్నకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చారని మండిపడ్డారు. రేవంత్.. దొంగల ముఠా నాయకుడిగా తయారయ్యారని విమర్శించారు. ఆ పార్టీ మోసాలకు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో విద్యావంతులైన యువత, ఉద్యోగులు ఆలోచించి బుద్ధి చెప్పాలని సూచించారు. శనివారం తెలంగాణభవన్‌లో కిశోర్ మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి 420 హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను మభ్యపెట్టారని, ఐదు నెలల్లో రేవంత్ చేసిందేమీ లేదని చెప్పారు. పట్టభద్రులు ఈ విషయాలను పరిగణనలోకి తీసుకోని, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తిచేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు ధర్మేందర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీశ్, కడారి స్వామియాదవ్, సంగెం ఉపేందర్, బీఆర్ఎస్వీ నాయకుడు అవినాశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ భర్తీచేసినట్టు చెప్పకుంటున్న నోటిఫికేషన్లు విడుదలైన తేదీలు

పోస్టు పేరు	పోస్టులు	నోటిఫికేషన్ తేదీ	పరీక్షలు	ఫలితాల విడుదల
గురుకులాల టీజీటీ, పీజీటీ	9,210	ఏప్రిల్ 2023	ఆగస్టు 2023	ఫిబ్రవరి 2024
పోలీస్ కానిస్టేబుల్	17,516	ఏప్రిల్ 2022	జూన్ 2023	4 అక్టోబర్ 2023
ఎస్ఐ, ఏఎస్ఐ	587	ఏప్రిల్ 2022	ఏప్రిల్ 2023	7 ఆగస్టు 2023
స్టాఫ్ నర్సులు	5,204	డిసెంబర్ 2022	2 ఆగస్టు 2023	23 డిసెంబర్ 2023

మొత్తం 32,517 పోస్టులు

శనివారం తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. చిత్రంలో మాజీ ఎమ్మెల్యేలు హర్షవర్ధన్ రెడ్డి, బాలరాజు, ఆనంద్

పోలీసులా.. కాంగ్రెస్ ఏజెంట్లా..?

- పాలమూరులో కేసీఆర్ నీళ్లు పారిస్తే కాంగ్రెస్ రక్తపుటేరులు పారిస్తున్నది
- కొల్లాపూర్ హత్యలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లిదే బాధ్యత
- కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ ఫ్యాక్షన్ జోన్‌గా మారే ప్రమాదం ఉన్నది
- జూపల్లి కృష్ణారావు హార్డ్‌కోర్ ఫ్యాక్షనిస్టు
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫైర్

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ): శాంతి భద్రతల పరిరక్షణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసులు కొందరు కాంగ్రెస్ ఏజెంట్లా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. మీరు పోలీసులా.. కాంగ్రెస్ ఏజెంట్లా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలపై దాడులు, హత్యలు జరుగుతున్నా కేసులు నమోదు చేయకుండా, బాధితులపైనే ఉల్టా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. పాలమూరు జిల్లాలో కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు పారితే.. ఇప్పుడు కాంగ్రెస్ రక్తపుటేరులు పారిస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న హత్యలకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూలును కల్లోలిత జిల్లాగా, శాంతిభద్రతలపరంగా సమస్యాత్మక జిల్లాగా ప్రకటించాలని సూచించారు. శనివారం తెలంగాణభవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్‌రెడ్డి, గువ్వల బాలరాజు, మెతుకు ఆనంద్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు రోజు రోజుకు క్షీణిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పదిరోజుల ముందే డీజీపీకి జిల్లాలో ఉన్న పరిస్థితులపై వివరించామని, అయినా శ్రీధర్‌రెడ్డి హత్య జరిగిందని చెప్పారు. హత్య కేసులో ఇప్పటివరకు ఒక్కరిని కూడా అదుపులోకి తీసుకోలేదని, రాయలసీమ ఫ్యాక్షనిజంలాంటి పరిస్థితులు ఇక్కడికి వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. జూపల్లి కృష్ణారావు హార్డ్ కోర్ ఫ్యాక్షనిస్టు అని ఆరోపించారు.

ఒక్కరినీ అరెస్టు చేయలేదెందుకు?

మంత్రి జూపల్లి మనుషులే తమ కుమారుడి హత్యకు కారణమని శ్రీధర్‌రెడ్డి తల్లిదండ్రులు స్పష్టంగా చెప్పారని, అయినా పోలీసులు కాంగ్రెస్ ఏజెంట్లలా వ్యవహరిస్తూ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు. నిందితులను ఎక్కడ దాచారో జూపల్లికి తెలుసునని, ఫ్యాక్షన్ సంస్కృతి జూపల్లికి వెన్నతో పెట్టిన విద్య అని ఆరోపించారు. అనేక గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై జూపల్లి మనుషులు దాడి చేస్తున్నా పోలీసులు చోద్యం చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కేసులో రాజీపడాలని బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు వేధిస్తున్నారని, పోలీసు వ్యవస్థను ఇలాగేనా నడిపేది అంటూ సీఎంను ప్రశ్నించారు. పోలీసులు కాంప్రమైజ్ ఏజెన్సీనా లేక కానిస్టిట్యూషన్ ఏజెన్సీనా అంటూ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. పోలీసులు జూపల్లి చెప్పినట్టుగా చేస్తున్నారని ఆరోపించారు. జూపల్లి కొల్లాపూర్‌కు యూపీ తరహా బుల్డోజర్ల సంస్కృతిని తెచ్చారని, తనకు గిట్టని వారి ఇండ్లపై బుల్డోజర్లను ప్రయోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు జరిగిన కొత్తలోనే మల్లేశ్ అనే మాజీ జవాన్‌ను హత్య చేయించారని ఆరోపించారు. శ్రీధర్ రెడ్డి హత్య కేసులో సిట్‌తో దర్యాప్తు జరిపి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నాగర్‌కర్నూలు జిల్లాను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించాలని, స్థానిక పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సీబీఐ చేత విచారణ జరిపించాలి: బీరం

కొల్లాపూర్‌లో హత్య రాజకీయాలపై మంత్రి జూపల్లి కృష్ణారావుకు సంబంధం లేకుంటే సీబీఐ చేత విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలని సూచించారు. మంత్రి అండతోనే కొల్లాపూర్‌లో హత్యలు జరుగుతున్నాయని, ఆయన అనుచరులే హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. యాదవ, ఎస్సీ, రెడ్డి సామాజికవర్గాల మీద జూపల్లి ప్రత్యేకంగా దాడులకు పురికొల్పుతున్నాడని ఆరోపించారు. శ్రీధర్ రెడ్డి హత్య కేసుపై సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే జూపల్లిని మంత్రివర్గం నుంచి తప్పించాలని పేర్కొన్నారు. జూపల్లి సొంత గ్రామం పెద్దదగడలో ధాన్యం గోడౌన్‌లో 15 వేల బస్తాలు మాయమయ్యాయని, జూపల్లి మనుషులు దొంగతనాలు చేస్తే కూలీలు, డ్రైవర్లు, సామాన్యులపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.

రేవంత్ ప్రభుత్వం పడిపోవడం ఖాయం: గువ్వల

కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే హత్యారాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆరోపించారు. పోలీసులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఓ న్యాయం.. బీఆర్ఎస్ కార్యకర్తలకు ఓ న్యాయం అన్నట్టుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. త్వరలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు పోటీకి ముందుకు రాకుండా ఉండేందుకే భయభ్రాంతులను గురిచేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ హింసారాజకీయాలకు బీఆర్ఎస్ భయపడబోదని స్పష్టంచేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అభిలాశ్ రంగినేని, కొమ్ము నరేందర్ పాల్గొన్నారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును
మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439
ముస్నూరుకాపు & పద్మశాలి స్పెషల్

వధువు కావలెను
★రెడ్డి :28 Yrs, 6ft, MBBS, MS (Ortho), Doctor, ప్రాపర్టీ 50Cr వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★రెడ్డి :28 Yrs, 5'8", MS, సాఫ్ట్‌వేర్, USA, I140, 200K, ప్రాపర్టీ 15Cr వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★రెడ్డి :30 Yrs, 5'10", MS, Canada PR, సాఫ్ట్‌వేర్, 100K, వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★రెడ్డి :32 Yrs, 5'8", MS, UK, సాఫ్ట్‌వేర్, 75LPA, వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★రెడ్డి :29 Yrs, 6'2", B.Tech సాఫ్ట్‌వేర్, 6LPA, ప్రాపర్టీ 30Cr వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★రెడ్డి :30 Yrs, 5'8", B.Tech, సాఫ్ట్‌వేర్, 29LPA, ప్రాపర్టీ 10Cr వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★రెడ్డి :38 Yrs, 6ft, B.Tech, సాఫ్ట్‌వేర్, 30LPA, వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★రెడ్డి-2వ పెళ్లి : 35 Yrs, 5'5", B.Tech గవర్నమెంట్ జాబ్, 15LPA, వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★2వ పెళ్లి-రెడ్డి: 35 Yrs, 5'11", MS, USA, 120, I140, వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★రెడ్డి-2వ పెళ్లి : 33 Yrs, 5'11", MBA (IIT), SWE, 37LPA వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను
★రెడ్డి :27 Yrs, 5'7", B.Tech, యోగ టీచర్, ప్రాపర్టీ 50Cr వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి :29 Yrs, 5'3", MBBS, MD, డాక్టర్, హైదరాబాద్, వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి : 25 Yrs, 5'4", B.Tech, ప్రాపర్టీ 8Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి : 28 Yrs, 5'5", M.S., SWE, USA, I 140, ప్రాపర్టీ 20Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి : 27 Yrs, 5'5", M.Tech (IIIT) సాఫ్ట్‌వేర్, 8LPA ప్రాపర్టీ 10Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి : 28 Yrs, 5'7", M.S., Canada PR, సాఫ్ట్‌వేర్, 90K ప్రాపర్టీ 10Cr వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి : 30 Yrs, 5'7", B.Tech సాఫ్ట్‌వేర్, 30LPA వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి-2వ పెళ్లి : 36 Yrs, 5'4", MS, USA, H1B, 65K, వధువుకి USA, వరుడు కావలెను. 9248064777
★రెడ్డి-2వ పెళ్లి : 30 Yrs, 5'5", B.Tech, సెంట్రల్ గవర్నమెంట్ జాబ్, 50,000/- PM వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★2వ పెళ్లి -రెడ్డి : 34 Yrs, 5'3", B.Tech, స్టాఫ్ట్‌వేర్, 30LPA వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

వధువు కావలెను
కోమట్ల అమ్మాయి కావలెను: కొమట్ల అబ్బాయి 36, MSc., ప్రైవేట్ లెక్చరర్ 30=15+15 వేలు, ఆస్తి 80 లక్షలు, నల్లగొండ, M9HB, మునుగోడు రోడ్, వీరయ్య, 9121325068.

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

Directorate General of Training
త్వరపడండి !! త్వరపడండి !!! పేరొందిన సెంట్రల్ గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో అడ్మిషన్ కోసం
సత్యమేవ జయతే
భారత ప్రభుత్వం
స్కిల్ డెవలప్‌మెంట్ & ఎంట్రప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ